మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 10.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 66 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

శనివారం, సూర్యోదయం: 5-58, సూర్యాస్తమయం: 6-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి తెల్లవారుజామున 5-46 వరకు. నక్షత్రం: చిత్త తెల్లవారుజామున 5-49 వరకు. వర్జ్యం: పగలు 11-46 నుంచి పగలు 1-35 వరకు. రాహుకాలం: ఉదయం 9-10 నుంచి ఉదయం 10-45 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-58 నుంచి ఉదయం 7-40 వరకు. అమృతకాలం: రాత్రి 10-35 నుంచి రాత్రి 12-23 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ సైన్యం

ఆర్టిలరీ, డ్రోన్లతో దాడులు.. రష్యా అప్రమత్తం

కుర్స్క్‌లో ఎమర్జెన్సీ ప్రకటించిన పుతిన్ సర్కారు

సురక్షిత ప్రాంతాలకు 3 వేల మంది తరలింపు

› 8

సిసోడియా విడుదల

› 7

మద్యం పాలసీ కేసులో సుప్రీం బెయిల్

17 నెలల తర్వాత జైలు నుంచి బయటకు

నియంతృత్వానికి చెంపపెట్టు: సిసోడియా

సత్యమే గెలిచిందంటూ ఆప్ సంబురాలు

విచారణ పూర్తయ్యేదాకా

జైల్లోనే మగ్గాలా?

చార్జిషీట్ల పేరిట ఇంకెంత కాలయాపన చేస్తారు?

సత్వర విచారణ కోరడం నిందితుడి హక్కు

జైలు నుంచి ఉపశమనం పొందేహక్కూ ఉన్నది

బెయిల్ ఓ నియమం.. జైలు మినహాయింపు

› 7

అందరూ గుర్తించాల్సిన సమయం రానే వచ్చింది

మద్యం కేసులో ఈడీ, సీబీఐకి సుప్రీం తలంటు

సుంకిశాల వద్ద రెండో టన్నెల్ గేటును అధికారులు ఓపెన్ చేయడంతో సాగర్ జలాల ప్రవాహ ఉధృతికి రిటైనింగ్ వాల్ ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన దుమారం రేపుతున్నది. ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం విరుచుకుపడుతుంటే.. ఆత్మరక్షణలో పడిన అధికారపక్షం పూటకో వివరణ ఇచ్చుకోవాల్సి వస్తున్నది. ప్రమాదస్థలిలో కూలీలు మాత్రం ఇలా నీటిలోనే నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు.

'సుంకిశాల'.. సీఎం అసమర్థతే

జ్యుడీషియల్ విచారణ జరపాలి..నిర్మాణసంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి: కేటీఆర్

ప్రమాదంపై సీఎంకు సమాచారం లేదా?

ఉద్దేశపూర్వకంగానే రహస్యంగా ఉంచారా?

సమాచారం తెలిస్తే అసెంబ్లీలో చెప్పలేదేం?

ప్రభుత్వం తప్పు లేకుంటే దాపరికమెందుకు?

కాంగ్రెస్ ఆలోచన విధానంలోనే లోపం

ఇది మూర్ఖపు ప్రభుత్వం: కేటీఆర్ ఫైర్

సుంకిశాల ప్రాజెక్టులో ఇంజినీరింగ్ లోపం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన విధానంలోనే లోపం ఉన్నది. సుంకిశాల ప్రమాదానికి కారణమై రాష్ట్ర ప్రజల సొమ్మును ప్రభుత్వం దుర్వినియోగం చేసింది. ఇది మూర్ఖ, కుత్సిత మనస్తత్వం ఉన్న ప్రభుత్వం. -కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): సుంకిశాల ప్రమాదానికి మున్సిపల్ శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆరోపణ చేశారు. ఈ ప్రమాదంపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని, నిర్మాణ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రమాదంపై ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి సమాచారం లేదా? సమాచారం ఉండి ఉంటే అసెంబ్లీలో ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది మూర్ఖపు ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అసమర్థత, చేతగానితనం, › 2వ పేజీలో

కూలిన ఘటన మా వరకు రాలేదు!

ఇది చాలా చిన్నది.. నష్టం చాలా తక్కువ

చిన్న ఘటన కాబట్టే ఇంజినీర్లు చెప్పలేదు

ప్రమాదంపై మారిన సర్కార్ స్వరం

వచ్చే వేసవికి నీళ్లివ్వాలనే తాపత్రయంలోనే ఘటన జరిగిందంటున్న తుమ్మల, ఉత్తమ్

మొన్న బీఆర్ఎస్ పాపమేనన్న భట్టి

సోషల్‌మీడియాలో చూసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందన్న మంత్రులు

› 2

సీఎంతో చర్చించి కమిటీ వేస్తామని వెల్లడి

సుంకిశాల వాల్ కూలిన ప్రదేశం పరిశీలన

తమ భూముల కోసం సీఎం రేవంత్, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి విన్నవిస్తున్న కొడంగల్ రైతులు

మా భూములు ఇవ్వాలని రేవంత్ బెదిరింపు

ఫార్మా కంపెనీలకు భూములు ఇవ్వాలని ఒత్తిడి

3 వేల ఎకరాల కోసం తిరుపతిరెడ్డి దౌర్జన్యం

భూములు ఇవ్వం.. మాకు అండగా నిలవండి

కేటీఆర్‌కు కొడంగల్ రైతుల వినతి

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): తమ భూములను ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెదిరింపులకు గురిచేస్తున్నారని కొడంగల్ రైతులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుతో మొరపెట్టుకున్నారు. ఈ విషయంలో తమకు అండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో సీఎం సొంత నియోజకవర్గంలోని రైతులు కేటీఆర్‌ను కలిశారు. కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలంలోని హకీంపేట, పోలెపల్లి, లకచర్ల గ్రామాల్లో దాదాపు మూడువేల ఎకరాల భూమిని రైతుల నుంచి బలవంతంగా తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్‌కు వివరించారు. ఫార్మా కంపెనీలు వస్తే కాలుష్యం పెరుగుతుందని, తమకు ఈ ఫ్యాక్టరీలు వద్దని రైతులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నా సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి › IIవ పేజీలో

రేవంత్ టూర్ అట్టర్‌ఫ్లాప్

రుణమాఫీ కాలయాపన కోసమే పర్యటన

› 3

ఫ్యామిలీతోనే పెట్టుబడులు: ఎన్నారై తిరుపతిరెడ్డి

సీఎం తమ్ముడిపై అరెస్టు వారెంట్?

› 8

న్యూజెర్సీ కోర్టు జారీ: ఎన్నారై డేవిడ్